మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :315 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 15-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## వందేళ్ల భూభారతి

### భూ భారతిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 14: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ ప్రారంభమైంది. సోమవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ఈ భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి చట్టాన్ని అంకితం చేస్తున్నామన్నారు. తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయని ఆయన గుర్తు చేశారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతోనే కుమురం భీమ్ పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. ధరణి కారణంగా తహశీల్దార్‌పై దాడి కూడా జరిగిందన్నారు. ఇదే ధరణి కారణంగా తెలంగాణలో జంట హత్యలు సైతం జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి.. మిగులు భూములను సేకరించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. సేకరించిన మిగులు భూములను పేదలకు పంచింది ఇందిర ప్రభుత్వమన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం మంచి చట్టాన్ని రద్దు చేసి ధరణి తెచ్చిందని మండిపడ్డారు. అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని విమర్శించారు. రెవెన్యూ సిబ్బందిని కేసీఆర్ ఎన్నో రకాలుగా అవమానించారని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది అంటే ప్రజలను దోచుకునే వారిగా గతంలో చిత్రీకరించారని.. తద్వారా ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు.

2లో



## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల..



హైదరాబాద్, ఏప్రిల్ 14: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జీవో విడుదలైంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సర్కార్ ఈ జీవోను విడుదల చేసింది. ఈనెల 8న దీనికి సంబంధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సర్కార్ పంపించగా.. అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. గ్రూప్

2లో

## ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్.. కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలు పెడితే తుఫాన్ వాతావరణంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఇంటికి త్వరగా పంపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఉద్ఘాటించారు.

2లో

## రజతోత్సవ మహాసభపై ఉత్కంఠ!



సవ్వాలే లేదు.. సభలు నిర్వహించడంలో ఇప్పటివరకు ఆ పార్టీని కొట్టినవారే లేరు. ఆవిర్భావం నుంచి ఉద్యమం దాకా.. ఉద్యమం నుంచి అధికారం దాకా.. భారీ బహిరంగసభలను సక్సెస్ చేయడంలో కారుపార్టీ ట్రాక్ రికార్డు వేరే లెవల్. అలాంటి పార్టీ ఇప్పుడు అధికారం కోల్పోయాక ఆవిర్భావ సంబరాలకు సిద్ధమవుతోంది. మరి, మరోసారి అక్కడే వేదికను సిద్ధం చేయడం వెనక కారణాలేంటి? ఎందుకు అదే ప్లేసును బీఆర్ఎస్ బాస్ ప్రిఫర్ చేస్తున్నారు? ఇదే ఇప్పుడ తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. 14ఏళ్ల ఉద్యమం.. పదేళ్ల అధికారం.. ఇప్పుడు ప్రతిపక్షంగా కదనోత్సాహం.. మొత్తంగా గులాబీసేన 25వసంతాలు పూర్తి చేసుకుంటోంది. అధికార పార్టీగా పదేళ్లపాటు పండగలా ఆవిర్భావ వేడుకలు

2లో

## కంచె గచ్చిబౌలి భూములపై స్పందించిన ప్రధాని మోదీ



చోటే భాయ్ ఆప్ నే క్యా కియా? పచ్చని అడవిపైకి బుల్డోజర్లను పంపిస్తారా? ప్రకృతిని విధ్వంసం చేస్తారా? వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తారా అంటూ ఫైర్ అయ్యారు బడే భాయ్ మోదీ. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అడవులను కూడా అంతం చేస్తోందని మండిపడ్డారువిద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ సర్కార్ తీరును తప్పుబట్టారు. కోట్లాది రూపాయల స్కామ్ జరిగిందని ఆరోపించారు. తక్షణమే వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. ఇవే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని మోదీ స్పందించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రధానమంత్రి. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న పచ్చని అడవిని లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం అటవీ సంపదను నాశనం చేస్తుందని మండిపడ్డారు నరేంద్ర మోదీ. కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు మోదీ. ఆ హామీలను గాలికొదిలేయడమే కాకుండా ప్రకృతిని ధ్వసం చేస్తూ స్వచ్ఛమైన గాలి లేకుండా చేస్తుందని విమర్శించారు ప్రధాని. మోదీ వ్యాఖ్యలపై స్పందించారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. తాము అడవిని ధ్వంసం చేయడంలేదన్నారు.

## సామాన్యుడికి పాదరక్షలు తొడిగిన మోదీ..



హిస్సార్: జీవితంలో ప్రతి ఒక్కరికి కొన్ని విలువైన క్షణాలు ఉంటాయి. అయితే ఎంతోకాలంగా ఎదురుచూసిన ఆ విలువైన క్షణాలు కళ్ల ముందుకు వచ్చినప్పుడు కలిగే ఆనందం, భావోద్వేగం మాటలకు అందదు. ఆ తృప్తికి మించిన తృప్తి ఇక జీవితంలో ఉండదనే అనుభూతి కలుగుతుంది. అలాంటి భావోద్వేగ ఘటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు జరిపిన హర్యానా పర్యటనలో చోటుచేసుకుంది. తన కోసం 14 ఏళ్లుగా పాదరక్షలు లేకుండా నడక సాగిస్తున్న రామ్‌పాల్ కశ్యప్ అనే వీరాభిమాని శపథాన్ని నెరవేర్చారు. కొత్త శాండల్స్ (బూట్లు) కశ్యప్ ముందుంచి వాటిని తొడుక్కునేందుకు మోదీ సహకరించారు. తన పట్ల చూపిన

2లో

## బెంగాల్‌లో మళ్లీ హింస.

కోల్‌కతా: వక్ఫ్ వ్యతిరేక ఆందోళనలు పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతూ హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. ముర్షిదాబాద్ తర్వాత తాజాగా బెంగాల్ సౌత్ 24 పరిగణాలలో హింస చెలరేగింది. ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (%xూఖీ%) మద్దతుదారులు నిషేధాజ్ఞలు ధిక్కరించి పోలీసులతో ఘర్షణకు

2లో



## కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు

రంగారెడ్డి, ఏప్రిల్ 14: జిల్లాలోని దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తనయ శ్రీ, అభినయ శ్రీ ఆడుకుంటూ ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లారు. వీరు కారులోకి వెళ్లిన వెంటనే డోర్ లాక్ అవడంతో ఊపిరాడక అల్లాడిపోయారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయారు చిన్నారులు. తనయ శ్రీ, అభినయ శ్రీ అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చారు. పెద్ద వాళ్లంతా ఇంట్లో ఉండగా చిన్నారులు ఆడుకుంటూ బయటకు వచ్చారు. తాము కారులో ఆడుకుంటామని పెద్దవాళ్లకు చెప్పారు చిన్నారులు. ఇందుకు వాళ్లు ఓకే చెప్పారు కూడా. దీంతో ఇంటి ఎదురుగా ఉన్న కారులోకి వెళ్లి ఆటల్లో మునిగిపోయారు. కానీ చిన్నారులు కారులోకి వెళ్లిన వెంటనే కారు డోర్ లాక్ అయ్యింది. కొద్దిసేపు ఆడిన చిన్నారులు కారు మొత్తం లాక్ పడిపోవడంతో ఊపరి ఆడక అవస్థలు పడ్డారు. కార్ డోర్ తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది రాలేదు. పెద్దవాళ్లను పిలిచేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వీరి మాటలు బయటకు వినిపించలేదు. దీంతో కాసేపు కారులో ఊపిరి అందక ఇబ్బంది పడిన చిన్నారులు ఆ తరువాత ప్రాణాలు విడిచారు.

# వందేళ్ల భూభారతి-భూ భారతిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను సైతం తొలగించారన్నారు. రెవెన్యూ సిబ్బందిని కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని స్పష్టం చేశారు. కొందరి వల్ల మొత్తం రెవెన్యూ శాఖను తాను దోషిగా చూడనని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం,అధికారులు వేర్వేరు కాదని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి భూమికి కొలతలు.. హద్దులు వేసి రైతులకు ఇద్దామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తొలుత ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పోర్టల్ అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాకాలు చేస్తోంది. అయితే ఈ పోర్టల్‌ను అప్ డేట్ చేసేందుకు ప్రజల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే.

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు.గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని మండిపడ్డారు. ధరణి ఆరాచకాల ఫలితం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిందని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల వేళ.. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పాడేశామన్నారు. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశామని.. అలాగే వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమమైన చట్టం రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావు వంటి నేతల సూచనలు సైతం తమ ప్రభుత్వం స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.


# ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్.. కేటీఆర్ ఫైర్

ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్‌కు కేటీఆర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ఆటో వాళ్ల దగ్గర నుంచి అంతరిక్షం వరకు ఎన్నికలొస్తే.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. రేవంత్ చెబితే నమ్మరు కాబట్టే.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పిలిచి కాంగ్రెస్ ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిందని తెలిపారు. దళితబంధు కింద ఇస్తామన్న రూ. 12లక్షలపై ఖర్గే, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటుపై స్పీకర్ తీరు సరైనది కాదన్నారు. ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 28శాతం వాటా ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. దళితబంధుతో బీఆర్ఎస్‌కు నష్టం జరిగిన మాట వాస్తవమని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని.. కానీ దళితబంధు పథకం దేశానికే ఆదర్శమని తెలిపారు. ఖలేజా ఉన్న నాయకుడు కాబట్టే.. కేసీఆర్ దళితబంధు లాంటి పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు.

రూ.12లక్షలు కాదు కదా.. రూ.12లు కూడా ఇవ్వరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి దొంగ అని షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ దళితజాతికి మాత్రమే నాయకుడు కాదు. గాంధీ, నెహ్రూకు ధీటైన నాయకుడు అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీజేపీ.. కేంద్రంలో ఎవరున్నా.. గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్ షా కామెంట్స్ దారుణమని చెప్పారు. మతం మతం అంటూ బీజేపీ దేశంలో విద్వేశాలు రెచ్చగొడుతుందని ఆరోపించారు. రైతుకు కరెంటు, రుణమాఫీ లాంటివి ఇస్తే.. మోదీ, బీజేపీకి నచ్చదని అన్నారు. దోపిడీ దారులకు వేల కోట్లు మాఫీ చేయటానికి బీజేపీ వెనుకాడదని ఆరోపించారు. డీ లిమిటేషన్‌తో దక్షిణాది గొంతు కోస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కూకట్ పల్లి వై జంక్షన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

## ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ , శేరి సతీష్ రెడ్డి





**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్)**: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదగవచ్చన్నారు. న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్‌కు జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే...ఆయన కలలను నెరవేర్చే సంకల్పం తీసుకోవడమే అని పేర్కొన్నారు. శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేవుడిలా ఉండే మనుషుల్లో ఓ మహాత్ముడన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వలనే నేడు దేశంలో ఒక వ్యవస్థ పని చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని అడ్డగోలుగా విమర్శించడం సరికాదని, రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడినప్పుడు, బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ పేరు ప్రస్తావించకుండా రాముడి పేరుతో మతపరంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మతాలను సమానంగా గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, రాజశేఖర్ రెడ్డి,దళిత ఐక్య వేదిక సభ్యులు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల సత్యనారాయణ, వి. బాబ్జి, దేవసహాయం, రేష్మ నాయుడు, పొడుగు అప్పారావు, పిడికిటి గోపాల్ చౌదరి,అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**కాజీపేట్ ఏప్రిల్ 14 నమస్తే హైదరాబాద్** భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బస్కే నాగరాజు అన్నారు, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కాజీపేట మండలం కడిపికొండ గ్రామం నుండి బీఎస్పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగరాజు హాజరై జెండా ఊపిరాలిని ప్రారంభించారు, బైక్ ర్యాలీ హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ  భారతదేశ ప్రజలు గర్వించదగ్గ మహెూన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు, ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్, జిల్లా కార్యదర్శి వసుకుల ప్రవీణ్, వర్ధన్నపేట నియోజకవర్గం ఉపాధ్యక్షులు పూలపాక శ్రీధర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కుశిల రాంబాబు, కాజీపేట మండల అధ్యక్షుడు మూలపాక రాజేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల..

ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు. ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవోను సీఎంకు అందజేశామన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏ పార్టీ ముందుకు తీసుకువెళ్లలేదన్నారు. అసెంబ్లీలో చర్చకే పరిమితం అయ్యాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే తాము కీలక అడుగు ముందుకేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ వేయమని చెప్పామన్నారు. చెప్పినట్లే ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు. రేపు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై ఉద్యోగ భర్తీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదిక మేరకే రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీవో నంబర్ 9ని విడుదల చేశామన్నారు. ఈ క్షణం నుంచే వర్గీకరణ అమలు అవుతుందన్నారు. రూల్స్ కోసం జీవో నంబర్ 10ని విడుదల చేశామన్నారు. రాబోయే జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ పెంచుతామన్నారు. ఈరోజు నుంచి పెద్ద సంఖ్యలో ఖాళీలు భర్తీ చేయబోతున్నామని.. వాటన్నింటికి వర్గీకరణ వర్తిస్తుందని వెల్లడించారు. జీవో నంబర్ 29 ప్రకారం రోస్టర్ పాయింట్స్ కేటాయింపు ఉంటుందని.. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం చాలా సంతోషమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# రజతోత్సవ మహాసభపై ఉత్కంఠ!

చేసుకున్న కారు పార్టీ.. ఇప్పుడు విపక్షంగా రజోత్సవ వేడుకలకు సిద్ధమవుతోంది. ఉద్యమకాలం నుంచి సెంటిమెంటల్‌గా కలిసొచ్చిన వరంగల్, కరీంనగర్ జిల్లాలనే.. ఈ వేడుకలకు వేదికగా ఎంచుకున్న గులాబీపార్టీ.. అక్కడి నుంచే మరో అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకుంది. ఉమ్మడి జిల్లాల మధ్య పొలిమేరల్లోనే మహాసభ నిర్వహణకు జోరుగా ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ఈసారి బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు%ొ% రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఉద్యమ పార్టీగా, అధికారపక్షంగా ఇంతకు ముందు ఒకెత్తు.. ఇప్పుడు ప్రతిపక్షంగా మరో ఎత్తు. అందులోనూ 25ఏళ్ల రజతోత్సవ పండగ. అందుకే, మహాసభ నిర్వహణ ద్వారా.. తెలంగాణ నలుమూలల నుంచి కార్యకర్తలను, ప్రజలను రప్పించాలని చూస్తోంది గులాబీ సేన. అధికారంలో ఉండి ఉంటే ఆ రేంజ్ వేరేలా ఉండేది. కానీ ఇప్పుడు ప్రతిపక్షంగా.. ఎన్నో అడ్డంకులను అధిగమించి అనుకున్న స్థాయిలో మహాసభను విజయవంతం చేయడం పెద్ద టాస్క్ అనే చెప్పాలి. అందుకే, బీఆర్ఎస్ సభ ఇప్పుడు అటు రాజకీయవర్గాల్లోనూ, ప్రజల్లోనూ హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే అన్ని జిల్లాలోనూ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్న గులాబీ హైకమాండ్%ొ% అధికారం ఉన్నా, లేకున్నా.. బహిరంగసభల నిర్వహణలో మనల్ని కొట్టేటోడు లేరన్నట్టుగా మనోధైర్యాన్ని పార్టీ శ్రేణుల్లో నింపే ప్రయత్నం చేస్తోంది.

# బెంగాల్‌లో మళ్లీ హింస.

దిగారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో పోలీసులు లాఠీచార్జి జరిపారు. భంగర్ ఏరియాలో సోమవారంనాడు జరిగిన ఈ ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. సెంట్రల్ కోల్‌కతాలోని రామ్‌లీలా మైదానం వైపు ఐఎస్ఎఫ్ మద్దతుదారులు పెద్దఎత్తున వెళుతుండటంతో పోలీసు వారిని అడ్డుకున్నారు. రామ్‌లీల మైదాన్‌లో ఐఎస్ఎప్ నేత, భంగర్ ఎమ్మెల్యే నౌషధ్ సిద్ధిఖి చేపట్టిన వ్యక్ఫ్ వ్యతిరేక ర్యాలీకి వెళ్లేందుకు కార్యకర్తలు వెళ్తుండగా వీరిని బసంత్ హైవేపై పోలీసులు నిలువరించారు. ఆందోళనకారులు పోలీసు బారికేడ్లపై విరుచుకుపడటంతో ఇరువైపులా ఘర్షణ చోటుచేసుకుంది. ఆందోళనకారులు పోలీసులు వాహనాలకు నిప్పుపెట్టారని, కొందరు పోలీసులు గాయపడ్డారని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. కాగా, ముందస్తు అనుమతి లేకుండా రామ్‌లీలా గ్రౌండ్‌లో ర్యాలీ నిర్వహించడంతో పోలీసులు లాఠీచార్జి జరిపారని, ఇందుకు నిరసనగా ఐఎస్ఎఫ్ కార్యకర్తలు హైవేపై బైఠాయింపు నిరసనకు దిగారని, పోలీసు బలగాలకు అక్కడకు చేరుకుని వారిని చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గత శుక్రవారంనాడు ముర్షీదాబాద్‌లో వక్ఫ్ వ్యతిరేక ఆందోళనలు హింసకు దారితీయడంతో ముగ్గురు మృతి చెందారు.

# సామాన్యుడికి పాదరక్షలు తొడిగిన మోదీ..

అభిమానానికి కశ్యప్ చలించిపోయారు. మోదీ సైతం ఆయన భుజం తడుతూ ఆత్మీయ సంభాషణ జరిపారు. హర్యానాలోని కైతాల్ నివాసి అయిన కశ్యప్ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగల నాయకుడు మోదీ అని బలంగా నమ్మేవారు. అదే నమ్మకంతో మోదీ భారతదేశ ప్రధాని అయ్యేంతవరకూ, ఆయనను స్వయంగా తాను కలుసుకునేంత వరకూ కాళ్లకు చెప్పులు వేసుకోనని ప్రతిజ్ఞ చేశారు. 2009లో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అప్పట్నించి ఎన్ని కాలాలు మారినా, ఎండొచ్చినా, వానొచ్చినా, ఎముకలు కొరికే చలిలోనైనా, వరదులు వచ్చినా పాదరక్షలు లేకుండానే తిరిగేవారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

## ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ





**ధర్మ సాగర్ ఏప్రిల్ 14 నమస్తే హైదరాబాద్** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలను ధర్మ సాగర్ మండల కేంద్రంలో బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిగంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ.

భీం రామ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లో మహుఅన్నఊరిలో రాంజీ మాలోజీ సాకుపాల్ , భీమా భాయ్ దంపతులకు జన్మించారు. అసలు పేరు భీమారావు రాంజీ అంబావాడేకర్. మహర్ కులానికి చెందినవారు అతని తండ్రి బ్రిటిష్ ఇండియా ఆర్మీలో సుబేదార్ గా పనిచేసేవారు.

1907లో మెట్రూక్యులేషన్ పాసైన అంబేద్కర్ ముంబైలోని ఎల్ఫిన్ స్టోన్ కళాశాల చేరి. అది సాధించిన మొదటి వ్యక్తిగా గుర్తింపు పొందారు. బరోడా మహారాజు షాయజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయలు విద్యార్థి వేతనంతో 1912లో బి ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. పట్టబద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కానీ పై చదువులు చదవాలన్న పట్టుదల వల్ల ఉద్యోగం చేయలేదు.

రాజ్యాంగ రచన: రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించి అంబేద్కర్ 60 పైగా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేశారు దేశంలో ఈ కొత్త చట్టం వచ్చిన ప్రభావితం అయ్యేలా కోట్లలో ఉంటారు. అందువల్ల సమస్య వచ్చాక చట్టాలను మార్చు కోవడం కంటే రాగల సమస్యల ముందే ఊహించి నివారనోపాయలు కూడా పొందుపరచడం తప్పనిసరి దానికోసం అప్పటికే ప్రజాస్వామ్యం అమల్లో ఉన్న దేశాల్లో రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ఆయా దేశాలు ఎదుర్కొన్న సమస్యను వాటి పరిష్కారాలను అధ్యయనం చేసి మన దేశ పరిస్థితులను తగినట్టుగా భారత రాజ్యాంగం తీర్చిదిద్దారు దేశంలో పటిష్టమైన వ్యవస్థల్ని నిర్మించేలా రాజ్యాంగంలో నిర్దేశించారు అంబేద్కర్ ఏ వ్యవస్థ తప్పు చేసినా మరో వ్యవస్థ దాన్ని సరిదిద్దే ఏర్పాటు చేశారు ఏ వర్గాన్ని పాలకులు నిర్లక్ష్యం చేసే అవకాశం లేకుండా చేశారు ప్రాథమిక హక్కులతో పాటు ప్రభుత్వాలకు మార్గ నిర్దేశం చేసే ఆదేశిక సూత్రాలను ఇచ్చారు ప్రజాస్వామ్యంలో కోటీశ్వరుల కైనా రోజు వారి కూలి అయిన ఒక ఓటుకు ఒకటే విలువ.


దేశంలో మత ,కుల, లింగ వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవించే స్వేచ్ఛ నిస్తూ దాన్ని రాజ్యాంగబద్ధం చేశారు బాబా సాహెబ్ ఆర్టికల్ 14 15 16లలో సమానత్వ హక్కులు కల్పించారు. ఇవే దశాబ్దాలుగా దేశంలో మహిళలు, దళితలు, ఆదివాసులు ,వెనుకబడిన కులాలకు రక్షణ కవచాలుగా ఉన్నాయి.

మహా మేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గావించి నాడు. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్ష వ్యక్తునిగా విఖ్యాతుడైననాడు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు,
చాడ కుమార్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,
గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
రోండి రాజు ఎక్స్ ఎంపిటిసి,
బొడ్డు లెనిన్ డిసిసిబి డైరెక్టర్,
బొడ్డు ప్రతాప్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,
నాగవెల్లి యుగంధర్ బిజెపి మండల పార్టీ నాయకులు
కొలిపాక రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,
సోంపల్లి అన్వేష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు,
చిలక రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు,
బొడ్డు ప్రేమ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, దంతూరి బాలరాజ్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మర్రిపల్లి యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు
బొడ్డ ప్రణయ్ ఎమ్మార్పీఎస్ మండల నాయక్, దార పేతురు, బొడ్డు చిన్న ప్రభుదాస్ నక్క ప్రవీణ్, పుట్ట జ్ఞానరాజ్, పుట్ట ప్రదీప్ కుమార్, కొట్టే శంకర్, నక్క శ్రీను, నక్క సిద్దు, జాలిగాపు సారయ్య, పుట్ట ప్రణయ్, గంగారపు శ్యామ్, గంగారపు జయరాజ్, క్గంగారపు అజిత్, గంగారపు సత్యం, సందెల సునీల్, చింత సిద్ధిక్, నక్క రమేష్, బొడ్డు రఘు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఒక పండుగ రోజు వడ్డేపల్లి రాజేశ్వరరావు.





**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్)** :కూకట్ పల్లీ డివిజన్ పరిధిలోని బిజెపి కార్యాలయంలో , దయార్ గూడ లోని అంబేద్కర్ సంఘం కూకట్ పల్లీ వై జంక్షన్ లోని దళితుల ఐక్యవేదిక కమిటీల ఆహ్వానం మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134'వ జయంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, ప్రపంచ మేధావిగా గుర్తింపబడ్డారు, అలాగే భారత రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ మహనీయుడుగా నిలిచి ఉంటారు.వడ్డేపల్లి రాజేశ్వరరావు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆహ్వాన మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం ఇందిరానగర్ కమిటీ, సంజీవయ్య నగర్ దళిత సంఘం మరియు ఫిరోజ్ గూడ లోని అంబేద్కర్ విగ్రహానికి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134'వ జయంతి వేడుకల్లో రాజేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు దళిత సంఘం నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

## రథయాత్ర ఘనంగా నివాళులు అర్పించిన తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం కాజీపేట

**కాజీపేట్ ఏప్రిల్ 14 నమస్తే హైదరాబాద్** కాజీపేట డీజిల్ కాలనీ చౌరస్తాలో తేజు మై మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాల కృష్ణ , సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ చిత్రపటాన్ని రథయాత్ర ర్యాలీ నీ ప్రారంభించి %ఇజీ% పాటలతో పాదయాత్రలో భాగంగా డీజిల్ కాలనీ చౌరస్తా నుండి బాపూజీ నగర్ చౌరస్తా మీదుగా జూబ్లీ మార్కెట్ మీదుగా కాజీపేట చౌరస్తా వెనుతిరిగి బాపూజీ నగర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ చిత్రపటానీ కి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించానము అనంతరం బాపూజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ నినాదాలతో ఒరేతాయి%ౌ% అనంతరం ఈ కార్యక్రమం లో కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహా నాయకుడు ఉన్నవాడికి లేనివాడికి ఓటు హక్కు దేశాన్ని పరిపాలించే హక్కు ఇచ్చారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ముఖ్య సభులు కోశాధికారి పప్పుల గోవర్ధన్, మరియు కొండ్ర నర్సింగరావు, సిహెచ్ కొమ్మాలు,




టిసి కుమార్ స్వామి, తండమల్ల వేణు, మైసరపు సిరిల్ లారెన్స్, ఓ భద్రయ్య, మైలారం శంకర్, కె మహేందర్, పడిదల శేఖర్, బొట్టు రాజు, సింగారపు రాజు, మద్దెల కార్తీక్, బి శ్రీకాంత్, జె యాదన్న, బి ఉప్పల్‌రావు, జి కుమార్, నాగరాజు, రాజ్‌కుమార్, రామ్ వెంకట్ రావు, బొబ్బిలి రాజేందర్, బండారు నర్సింగరావు, బత్తుల సమ్మయ్య, పి రాజేష్, ఎం ప్రవీణ్, ఎం శ్రీకాంత్, అంకేశ్వరపు సురేందర్, గడ్డం బాబు, జె నరేందర్, కె రమేష్, అశోక్, తమ్ముడి మధు, రాజేందర్, ముప్పిడి నారాయణ, ఎ కుమార్ స్వామి, ఆర్ జి వెంద్రబాబు, గడ్డంబాబు, గొర్రె రాజన్న,, పర్లపల్లి రాజేష్,తదుపరి అంబేద్కర్ వాదులు మాల మహానాడు నేత వెంకట్, జిలకర శ్రీనివాస్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# వెంపటి గ్రామం ఓ మంచి నాయకుడిని కోల్పోయింది

## విక్రమ్ రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటు
## ఘనంగా విక్రం రెడ్డి దశదినకర్మ
## హాజరైన వివిధ పార్టీ ముఖ్యులు





**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 14:** గాయం విక్రం రెడ్డి మరణంతో వెంపటి గ్రామం ఆత్మీయుడిని, మంచి నాయకున్ని కోల్పోయిందని, గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని వివిధ పార్టీల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన వెంపటి గ్రామ మాజీ సర్పంచ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాయం విక్రమ్ రెడ్డి దశదిన కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై విక్రమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ... గత 40 ఏండ్లుగా విక్రమ్ రెడ్డి తన గ్రామానికి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన వివిధ పార్టీల కొనసాగినప్పటికీ ఆయా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు అటు ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నారు. విక్రమ్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారంతోపాటు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. విక్రమ్ రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడూ మన మనస్సుల్లో, ఈ ప్రజల గుండెల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన రాష్ట్ర జిల్లా మండల నాయకులు వెంపటి గ్రామ ప్రజలు, విక్రమ్ రెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదాం

### కొత్తపల్లి శివ కుమార్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి.



**నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికో,ఒక మతానికో చెందిన వాడు కాదని కుల,మతాలు లేని సమ సమాజ నిర్మాణమే అతని ఆశయమని అన్నారు. అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఎవరైతే పోరాడుతారో వాళ్ళే అసలైన అంబేద్కర్ వారసులని అన్నారు. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజు రోజుకి మతోన్మాదం పెచ్చరిల్లుతూ మనుషుల మధ్య తారతమ్యాలు పెంచుతూ ఒక కులం వారు మరో కులం పై ఒక మతం వారు మరో మతంపై దాడులు చేసుకునే విష సంస్కృతిని సృష్టించింది అన్నారు. భారత దేశంలో మతోన్మాద ఫాసిస్టు హిందుత్వ దేశం కోసం ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా మైనార్టీలను, దళిత, బహుజనులను,ప్రశ్నించే కమ్యూనిస్టులను ఈ దేశంలో లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందుకే మేధావులు,ప్రశ్నించేవారు, మైనారిటీలు, దళిత బహుజనులు కమ్యూనిస్టులు ఏకమై బిజెపి కుట్రలను అడ్డుకొని అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారాసాని చంద్రకళ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టియుసీఐ జిల్లా నాయకులు ఎస్కే.సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి జయమ్మ, జిల్లా నాయకులు పద్మ, పిడిఎస్యు జిల్లా నాయకులు విజయ్,నగేష్,ప్రకాష్, రేణుక,లక్ష్మీ, శ్రీదేవి,శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

## జార్జి రెడ్డి స్ఫూర్తితో శాస్త్రీయ విద్య,సమానత్వ సమాజ స్థాపనకై పోరాడుదాం

### ఎర్ర అఖిల్ కుమార్ పీడీఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14:** ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార, ఇండియన్ చేగువేర, పిడిఎస్యు వ్యవస్థాపకులు జార్జి రెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా సోమవారం కామ్రేడ్ విక్రమ్ భవన్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్యు) మరియు ప్రజా సంఘాల అధ్వర్యంలో జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు అందించాల్సిన విద్యను కార్పొరేట్,ప్రైవేట్ శక్తులకు ప్రభుత్వ విద్యను అప్పనంగా అప్పజెప్పి పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మిగిల్చారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను మొత్తం కూడా కాషాయకరణ చేసేందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొని వచ్చింది అన్నారు. శాస్త్రీయమైన ఆలోచనలు విద్యార్థులకు రేకెత్తించకుండా పురాణాల పేరుతో విద్యార్థుల మెదలల్లో మూఢవిశ్వాసాలతో నింపేందుకు తీవ్రమైన కృషి చేస్తున్నది అన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి శాస్త్రీయమైన విద్య విధానం కావాలని పేదోడికైనా పెద్దోడికైనా ఒకే రకమైన విద్య ఉండాలని ఆశించాడు అన్నారు. ఆశించడమే కాకుండా పేద విద్యార్థులను పోరాటాలలో ఇముడించడం జరిగింది అన్నారు. జార్జి రెడ్డి యొక్క ఆశయ సాధనకై విద్యార్థులంతా చైతన్యవంతులై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ప్రశ్నించాలని జార్జిరెడ్డి అడుగుజాడలో ముందుకు నడుస్తూ శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సూరం విజయ్, వంటికొమ్ము నగేష్ రెడ్డి,బీమనపెల్లి ప్రకాష్, భవాని,రేణుక, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారాసాని చంద్రకళ, కోశాధికారి జయమ్మ, సహాయ కార్యదర్శి సంతోషి మాతా, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, టియుసీఐ జిల్లా నాయకులు సయ్యద్, గులాం హుస్సేన్,లక్ష్మీ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం,సమానత్వం మానవ హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 14)** సామాజిక న్యాయం,సమానత్వం మానవ హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఉన్నత పదవులను సైతం తృణప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. కుల నిర్మూలన వంటి ప్రముఖ రచనలతో కుల ఆధారిత వివక్షతను రూపుమాపడానికి కృషి చేశాడని అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించి,ఓటు హక్కును కల్పించారని,ఈ సమాజంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రత్యేక చట్టాన్ని రూపొందించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల వల్లనే ఈరోజు నేను ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. ముప్పై సంవత్సరాలుగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణకు చట్టం చేస్తూ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో విడుదల చేసి ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి ద్వారా రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని దాని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కొత్త చట్టం తీసుకవచ్చి భూముల సమస్యలకు పరిష్కారాన్ని చూపనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే మారయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ వలి,మాజీ జెడ్పిటిసి రాజగోపాల్ రెడ్డి, పేరాల పూలమ్మ, సోమన్న, ఎర్ర యాదగిరి విక్రమ్ రెడ్డి జనార్ధన్, కుశలవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, పాల్వాయి పరుశురాములు, జంపాల రవి,వంగూరు దామోదర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఈటూరు పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కాజీపేట (నమస్తే హైదరాబాద్) :**వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 63 వ డివిజన్ నందు డా .బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి

సమానత్వానికి శిల్పి, రాజ్యాంగానికి నేత,
బహుజనుల ఆశాజ్యోతి
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.
ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమే.
జాతికి న్యాయం నేర్పిన మహానేతకు నా ఘననమస్సులు.
పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్
నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం

ఈ కార్యక్రమంలో కాజిపేట్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ గుర్రపు కోటేశ్వర్ బోయిన కుమార్ యాదవ్ 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ రాజారపు స్వామి నీరటి సాయి రాజు గంగుల శ్రీనివాస్ రెడ్డి మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి అనిత రెడ్డి అర్చన చందన ప్రియ అధ్యక్షులు షేక్ మహమూద్ మహేందర్ రెడ్డి రావుల విద్యాసాగర్ వసుకుల శీను ఇమ్మడి బాబు కాసర్ల నాగేష్ సత్యవరం మధుకర్ అశోక్ గంగుల రాజిరెడ్డి చిన్న వంశీ అశోక్ రడపాక కిషన్ మాతంగి నరసింహ క్యాబ్ రాజు యాసీన్, చిన్న, బొడ్డు దేవయ్య, జార్జ్, నవీన్ ,సంతోష్ ,దువ్వ విజయ్, మరియు అంబేద్కర్ నగర్ వాసులు బుక్క స్వామి కాదాసీ రామస్వామి నల్ల వెంకటస్వామి గొల్ల కుమార్ కరుణాకర్, కుంబాల శీను, శ్రావణ్, మాతంగి కిరణ్, బంటి, సిద్దు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబెద్కర్ 135వ జయంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని అంబెద్కర్ నగర్ మరియు పీజేఆర్ నగర్ లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి, స్వతంత్ర్య భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, దేశంలోనే ప్రముఖ న్యాయనిపుణుడిగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా అంబేద్కర్ ఎంతో ప్రసిద్ధిగాంచారని గుర్తుచేశారు. అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహానీయుని బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, అంబెద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రతి పౌరుడి నైతిక అభివృద్ధియే దేశాభివృద్ధి అని చెప్పిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం,మక్తా మహబూబ్ పెట్ లోని అంబేద్కర్ విగ్రహాలకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిది.చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పింది డాక్టర్ బీ.ఆర్ అంబేద్కరే.ఆయన బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం నేతృత్వంలో సాకారం చేసుకున్నాం. బోధించు, సమీకరించూ, పోరాడు అని చెప్పారని, ఆయన మార్గంలోనే పయనిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివి జన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో ఎస్సీ మోర్చా పత్తి బాషా శివ ఆద్వర్యంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన షెడ్యూల్ కులాల ఆశాజ్యోతి డాక్టర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మారబోయిన రవి కుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయనకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ బహుజన బిడ్డల అభివృద్ధి కోసం చేసిన అవిశ్రాంతంగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజయేందర్ సింగ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలివెముల మనోహర్,మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది మాణిక్ రావు, మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కిష్టాపురం ప్రభాకర్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగుల్ ,గుండె గణేష్ ముదిరాజ్ ,జాజి రావు, రాము , వరప్రసాద్ , జాజిరావు శ్రీనివాస్ , సురేష్ , శివరాజ్ , రత్నకుమార్ ,పవన్ యాదవ్, కుమారస్వామి, అభిరామ్, ప్రభాకర్, లతో పాటు ఓంకార్ నగర్ కాలనీ కి చెందిన బస్తీ వాసులు రామాంజనేయులు, అంజప్ప ,ఇషాకు బి.చోటారాం ,జి.సురేష్ కుమార్,జి.సంతోష్ కుమార్ ,బి.సురేష్ కుమార్ ,ఎం.ఎల్లప్ప,జి.రాజు ,జి.హనుమంతు, శేఖర్ దాసు, బేడ బుడగ జంగం జన సంఘం నాయకులు కప్పరి జంగయ్య , కోమారి కోటయ్య, సల్ల ఆంజనేయులు ,డొక్కా మొగిలయ్య , పస్తం సారయ్య , ఉబిది శివ, బుచ్చప్ప, ,కోమారియాదగిరి కళ్లెం బాబు ,కొండపల్లి సమ్మయ్య, పత్తి వెంకటేష్ ,కళ్లెం భాస్కర్, కళ్లెం యాదగిరి ,పత్తి రవి ,పత్తి మహేష్ ,కడమంచి భాస్కర్ ,వారణాసి అఖిల్ చల్లామచ్చ గిరి, చల్లా ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి)**సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ముందుగా దయార గూడ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. అనంతరం మూసాపేట్ గూడ్స్ రోడ్ వై జంక్షన్, ఇంద్రానగర్, ఫిరోజ్ గుడా కమ్యూనిటీ హాల్, ఓల్డ్ బోయిన్పల్లి హస్మత్పేట వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలోనే ఒక నిమ్న వర్గం లో జన్మించి ఎంతో కష్టపడి చదువుకుని భావితరాలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని.ఆయన చేసిన సేవలను నేటి యువతరానికి తెలిసేలా ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు తెలపాలని కోరారు.

# ఘట్కేసర్ కరెంట్ ఆఫీస్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఘట్కేసర్ ఏప్రిల్ 14 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ కరెంట్ ఆఫీస్ లో ఎస్సీ ఎస్టీ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎస్సీ ఎస్టీ యూనియన్ కీసర డివిజన్ ప్రెసిడెంట్ వీరు నాయక్, సెక్రటరీ ఎస్ నరసయ్య మాట్లాడుతూ స్టేట్ ప్రెసిడెంట్ దాసరి శ్యాం మనోహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము చంద్రయ్య, సెక్రటరీ జనరల్ మేడ్ రమేష్, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జె నరసింహ, లక్ష్మణ్, ముఖ్య అతిథులుగా విచ్చేసి ఘట్కేసర్ సెక్షన్ ఆఫీసులో అంబేద్కర్ జయంతిని నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో కార్మికులంతా కలిసి అంబేద్కర్ ఫోటోకి పూలదండ వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ వెంకటేష్, రీజినల్ ప్రెసిడెంట్ ధన్ని రామ్, వెంకట స్వామి, రాజేంద్ర ప్రసాద్, బద్రి, శంకర్, రామచందర్, వి.భాస్కర్ రావు, కీసర డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగు జాడల్లో అందరం నడుద్దాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని గోపినగర్ అంబేద్కర్ భవన్ నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం రూపొందించేందుకు అంబేద్కర్ విశేష కృషి చేశారని,పేదరికాన్ని నిర్మూలించి నప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్టు అని తెలిపారు.మాటలతో కాకుండా చేతలతో చూపిస్తేనే పేదరికం పోతుందన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి దిశలో పయనిస్తోందన్నారు.సంక్షేమ పథకాల అమల్లో దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని అన్నారు.ఎంత కాలం జీవించామన్నది కాదు,ఎంత గొప్పగా జీవించామన్నదే జీవితం అనే అంబేద్కర్ సూక్తిని కార్పొరేటర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాశిమ్ సర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భరత్, యాదాగౌడ్, పద్మరావు, నరసింహ, సత్యనారాయణ, ముసలయ్య, రాజా, రమేష్, దస్తగిర్, పెంటయ్య, బాలనాయక్, దేవిప్రసాద్, సత్యనారాయణ, నర్సింలు, ప్రవీణ్, అబ్రహం, గండయ్య, జగదీశ్, యేసు రజాక్, ఖాజా, బాబ్బన్న, రియాజ్, అజాజ్,వెంకటేష్, రాందాస్, అబ్దుల్ ఘని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు డా.బీ.ఆర్.అంబేద్కర్ : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** బడుగు,బలహీనవర్గాల ఆశా జ్యోతి పేదల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలను చేసిన మహానుభావుడు అందరివాడు అంబేద్కర్ అని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.సోమవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్బంగా డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో గల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పూలమాలలు వేసి నడిగడ్డ తాండ వాసులు, స్థానిక నాయకులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. కార్మిక,పేదల, మహిళల హక్కుల కోసం ఎన్నో చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచి వారి హక్కులను కాపాడారన్నారు. ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేపం కోసం అహర్నిశలు కృషిచేసి అందరివాడిల చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, సీనియర్ నాయకులు మర్రపు గంగాధర్ రావు, శివ,అడ్డు, అవినాష్, నడిగడ్డ తాండ వాసులు నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామినాయక్, శంకర్ నాయక్, రత్నాకర్,రెడ్యానాయక్,హనుమంత్ నాయక్,దశరథ్, సుధాకర్, కమలాకర్, సీతారాం, లక్పతి, లక్ష్మణ్, తిరుపతి, గోపి, అబ్రహాం, సోమేష్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఘట్కేసర్ ఏప్రిల్ 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కూడాలి వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు తోక మల్లేష్ (కాంగ్రెస్ సీనియర్ నాయకుడు), కనకుంట్ల ప్రసాద్ (ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు), ఎన్ వై భానుప్రకాష్, గంగారం ఆంజనేయులు, రమేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం ఎంత సంతోషంగా ఉందని అన్నారు.



## ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాదయాత్ర నిర్వహించారు




**ఘట్కేసర్ ఏప్రిల్ 14 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మామిళ్ళ ముత్యాల యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్.పాదయాత్ర అంబేద్కర్ కూడలి నుంచి మున్సిపల్ ఆఫీస్ గాంధీ విగ్రహం వరకు. గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు 134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తించి, వారిని స్మరించుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనులను ప్రజలకు వివరిస్తూ వారి వారి అభిప్రాయాలు తెలిపారు. ముత్యాల యాదవ్ మాట్లాడుతూ పాదయాత్రకు విచ్చేసిన పెద్దలకు కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించు అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించి కరపత్రాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫైర్ సిబ్బంది మాట్లాడుతూ... ఎండలు తీవ్రంగా ఉండే ఈ రోజుల్లో అగ్ని ప్రమాదాల సంభవించకుండా అన్ని దుకాణాల సముదాయాలు, ఇల్లు ,స్కూల్స్, హాస్పిటల్స్ మొదలగు ప్రాంతాల్లో కచ్చితంగా ఫైర్ సేఫ్టీని పాటించి.చిన్న పిల్లలకు అగ్నిమాపక వస్తువులను దూరంగా ఉంచేటట్లు చూడాలని. ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. 1944లో ముంబై విక్టోరియా రాక్ యార్డులో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అసువులు బాసిన సందర్భంగా అప్పటినుంచి ఏప్రిల్ 14 నుంచి 20 వరకు ప్రతి సంవత్సరం ఈ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారని.. ప్రజలందరూ కూడా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జగన్మోహన్ లచ్చి రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఘట్కేసర్ ఏప్రిల్ 14 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ ప్రజల్లోనే అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేకల దాస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.

ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మామిళ్ల ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు, మీసాల మల్లేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజు ప్రతి ఒక్కరు రాజకీయంలో, సమాజంలో, దేశ విదేశాల్లో, తలెత్తుకొని తిరిగేలా చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని, అతని జయంతి



జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మామిళ్ళ చిత్తారి యాదవ్, తోక మల్లేష్, ఈరీటం జగదీష్, ఎం ఆర్ పి ఎస్ ప్రసాద్ సీనియర్ నాయకులు, తోక రాజు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరి ఫౌండేషన్ 2025 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు ను అందుకున్న కొలకలూరి నవీన్ కుమార్



**ఘట్కేసర్ ఏప్రిల్ 14 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని దళిత రత్న కొలకలూరి నవీన్ కుమార్ కు జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2025 కి ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన బండ ప్రకాష్ (డిప్యూటీ చైర్మన్ ఆఫ్ ది తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్) చేతుల మీదగా అవార్డును కొలకలూరి నవీన్ కుమార్ అందుకోవడం జరిగింది. డాక్టర్ వెన్నెల గద్దర్ (చైర్ పర్సన్ తెలంగాణ సాంస్కృతిక సారధి) పత్రాన్ని రామకృష్ణ గౌడ్ (చైర్మన్ తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్) రామ శెట్టి దొరయ్య స్వామి (ఫిలిం ఆర్టిస్ట్), శ్రీ దైవాజ్ఞ శర్మ, డాక్టర్ షేక్ సుభాన్ అలీ, గంగుల అంజయ్య యాదవ్ (కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్), సామాజిక సేవ వేత్త అనితారెడ్డి, శోభారాణి (గాయని), వల్లూరి ఫౌండేషన్ అధినేత వి ఆర్ శ్రీనివాస్ రాజు (ఫౌండర్ అండ్ చైర్మన్) మాట్లాడుతూ సమాజంలో వారి సేవలను గుర్తించి రానున్న రోజులో ఎక్కువ అవార్డు ఇవ్వాలని శ్రీ వల్లూరి ఫౌండేషన్ వారి ముఖ్య ఉద్దేశం. అటువంటి వారిని గుర్తించడం వల్ల సమాజంలో వారికి మంచి పేరు ప్రఖ్యాతులు లభిస్తాయని గుర్తు చేశారు. దళిత రత్న కొలకలూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అనే నినాదంతో ముందుకెళ్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని గుర్తు చేశారు. ఈ అవార్డును ఇచ్చిన వల్లూరి ఫౌండేషన్ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, శ్రీ రంయాల శ్రీధర చార్యులు, సుధాకర్, వనజ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు.
### - పాల్గొన్న పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు పర్యటించి వారివారి రాజ్యాంగాలను పరిశోధించి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మనకు అందించారని, దళితులకు రిజర్వేషన్ కల్పన వంటి విప్లవాత్మక అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారు,ఇది కేవలం సమాజంలో ఉన్న అసమానతలను దూరం చేయడానికి అని ఆయన చెప్పుకొచ్చారు. అనగారిన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన నాడే అంబేద్కర్ కల సాకారమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు,బాలరాజు,యాసారం శ్రీనివాస్, గడీల జగన్ రెడ్డి,జిలాని పాషా,మల్లం వెంకటేష్ గౌడ్,అశోక్,సతీష్,కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
### టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)

**వర్దన్నపేట,14ఏప్రిల్,క్రాంతిజ్యోతి:**నేటి తరం యువత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ) పిలుపునిచ్చారు.సోమవారం వర్దన్నపేట మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**భారీ ఎత్తున పోలీసుల పహార మధ్య విగ్రహా ఆవిష్కరణ పోలీసులు కాంగ్రెస్ తొత్తుగా మారొద్దని వార్నింగ్ ఇచ్చిన మాజీ మంత్రి**








**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ విచ్చేశారు వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు దేవరుప్పుల లో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పోలీసులు అడ్డుకున్నారు వందమంది పోలీసుల పహారా మధ్య పోలీసుల వలయాన్ని చేదించి మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన చేశారు. పోలీసులకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది తీవ్ర స్థాయిలో పోలీసులపై మండిపడ్డ మాజీ మంత్రి ఎర్రబెల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క ఏడాదిలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందనీ పోలీసుల తీరు ఇలానే ఉంటే డిజిపి ఆఫీస్ వద్ద ధర్నా చేస్తామన్నారు. నాకు ఇంత అవమానం ఎప్పుడు జరగలేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మాజీ మంత్రినీ నాపై పిడి గుద్దులు గుద్దడమేమిటి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడం చాలా బాధాకర విషయం అని తెలిపారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్య%శీ%త కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాను . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంట మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు కష్టపడి పతి వ్యక్తులకు పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. దళితులందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి మీరు కాంగ్రెస్ పార్టీగా తొత్తుగా మారారని ఒక్కసారి గుర్తుపెట్టుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు నేను చెప్తున్నా గతంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు నా స్థాయికి నా అనుభవంలో ఒక్కసారి కూడా అటంకం జరగనీయలేదు. నాకు నచ్చిన ముఖ్యమంత్రిలు ఒకటి టిడిపి మాజీ ముఖ్యమంత్రి నందమూరి ఎన్టీ రామారావు. గతంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరు నాకు నచ్చిన వ్యక్తులు. ఏ రోజు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన ఒక కేసు కూడా పెట్టలేదని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కనీసం ఆరు గ్యారెంటీలను అమలు చేయక రోజువారీగా పబ్బం గడుపుతున్నారని తెలిపారు. వచ్చేది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో పాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్. మాజీ ఎంపీపీ బస్వ సావిత్రిమల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

## పోచారంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**పోచారం ఏప్రిల్ 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నానవత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి వేడుకలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అచ్చులు నరసింహ, మున్సిపల్ ఉపాధ్యక్షులు తోర్యనాయక్, రేతి వెంకటేష్ యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి కే లో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు




**పోచారం ఏప్రిల్ 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఆర్ జి కే లో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను, బడుగు బలహీన వర్గాలకు ఓటు ఒక కల్పించడం, రాజ్యాంగ రచయిత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకలి బాల్రెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతల యాదయ్య సిపిఎం పార్టీ తదితరులు పాల్గొన్నారు

# సంస్కరణలకు ఆద్యుడు బిఆర్ అంబేద్కర్

**- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**
**- అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి సంబరాలు**

**నమస్తే హైదరాబాద్ :**
సంస్కరణలకు ఆద్యుడు బిఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల కమిటీ అధ్యక్షుడు ఐత రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలు కోలాట ఆటపాటలతో డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సంబ్బండ వర్గాల అభ్యున్నత కోసం పాటుపడిన మహానీయుడు బిఆర్ అంబెద్కర్ అని వ్యాఖ్యానించారు. ఆయన జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అయినా నిర్మాణం చేపట్టిన భారత రాజ్యాంగం వల్లే ఇప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరవెల్లితోందని ఉపోద్ఘాటించారు. వాడ వాడన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ





ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామచందర్, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి, మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్,పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎంపీపీ యువరాజ్



**నమస్తే హైదరాబాద్ :** భారత రత్న అంబేద్కర్ కు వి. కోట ఎంపీపీ కే యువరాజ్ ఘన నివాళులు అర్పించారు.సోమవారం వి.కోట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్బంగా ఎంపీపీ కే యువరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డి ఏకే తమిమ్ ఖాన్, ఎస్సీ సెల్ బాబు,ఎంపీటీసీలు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యేను పిలవకుండా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతవరకు కరెక్టు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):**దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరుప్పుల మండలకేంద్రంలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణలో మమ్మల్ని కూడా భాగస్వాములను చేస్తే బాగుండని,ప్రోటోకాల్ ను విస్మరించి మా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పిలవకుండా విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఇంతవరకు కరెక్ట్ అని అన్నారు .ఇది చాలా బాధాకరమని,గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులకు కల్యాణలక్ష్మి,షాది ముభారక్ చెక్కులొస్తే పార్టీ మారితేనే ఇస్తామని చెప్పిన సందర్భాలున్నాయని,స్థానిక ఎమ్మెల్యేను పిలవకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని,డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కులానికి,వర్గానికి సంబంధించిన వాడు కాదని అందరివాడని,అంబేద్కర్ ఆశయాలను విస్మరించి చేయడం బాధాకరమని,ఇకనైనా మేలుకొని అందరినీ కలుపుకొని సమిష్టిగా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా పీర్జాదిగూడ 25వ డివిజన్ లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన ఎంపీడీఓ వెంకటరమణ

**నమస్తే హైదరాబాద్ : ::**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం భారత రత్న అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండల పరిషత్ వర్ధన్నపేట కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. వెంకటరమణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి వర్గాల ప్రజలు సమాన హక్కులు పొందగలుగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్ కు తెలంగాణ వ్యక్తిని అడ్వైజర్ గా నియమించాలి

### అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు



**హైదరాబాద్( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ సలహాదారునిగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తిని అడ్వైజర్ గా నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పాలకులు శేషగిరిరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ లు, ఇతర రంగాల్లో నిష్ణాతులు ఉన్నారని, వారు కాకుండా మన రాష్ట్రాలో పాలన రంగంలో లేని వ్యక్తిని సలహాదారునిగా నియమించడం సబబు కాదన్నారు. తమిళనాడుకు చెందిన గోవిందహరిని ధార్మిక సలహాధారునిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఖండిస్తున్నామని, ఆయన నియామక ఉత్తర్వుల జీవోను వెంటనే ఉపసంహరించుకొని, తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని ధార్మిక పరిషత్ కు అడ్వైజర్ గా నియమించాలని, లేని పక్షాన బ్రాహ్మణ సంఘాలు, బ్రాహ్మణులందరూ దేవాదాయ శాఖ కార్యాలయం ముందు
నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఇందులో అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి రాంబాబు, అప్పలాచారి, బాల భాస్కర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల మధ్య డాక్టర్ అనితా రెడ్డి జన్మదిన వేడుకలు




**నమస్తే హైదరాబాద్ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను స్పందన మానసిక దివ్యాంగుల,భధిరుల ఆశ్రమంలో నిర్వహించుకున్నారు.ముందుగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు అందించి పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ తన పుట్టిన రోజు కల్మషం ఎరుగని మానసిక దివ్యాంగ పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని,గత 30 సంవత్సరాలుగా తన పుట్టిన రోజు ఇలా అనాధలు,దివ్యాంగుల మధ్యనే చేసుకుంటున్నాని,వీరికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని తెలిపారు. మానవ సేవనే మాధవ సేవ అని మానసిక దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో వ్యవహరించాలని అన్నారు.పార్టీల పేరిట డబ్బులు వృథాగా ఖర్చు చేసేకంటే ఇలా అందరికి సంతోషాన్నినిచ్చేలా ప్రతి ఒక్కరూ తమ జన్మదినోత్సవాలు,ఇతర ముఖ్యమైన దినోత్సవాలను దివ్యాంగులు,అనాధల మధ్య చేసుకోవడం,వీరి పట్ల ప్రేమగా వ్యవహరిస్తే వీరికి అందరూ ఉన్నారన్న భావన కల్పించిన వారమవుతామని అన్నారు.పది మందిని ఆనంద పరచడమే నిజమైన సంతోషం అన్నారు.భారత రాజ్యాంగకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించిన రోజే తన జన్మ దినోత్సవం కావడం కూడా సంతోషంగా ఉందని,వారి ఆశయాలను కొనసాగించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సుచరిత,హరిత,వసుధ, అలేఖ్య,భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమ సమాజ స్వాప్నికుడు

- విద్యతోనే సమ సమాజ నిర్మాణ స్థాపన సాధ్యం
- విశ్వవిజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు
- మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అంటరానితనం కుల నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేనిది
- ప్రముఖ భారతీయ న్యాయవాది స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి
- భారత రాజ్యాంగ శిల్పి,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యా దేవి



**నమస్తే హైదరాబాద్ : :**భారత రాజ్యాంగ రూప శిల్పి,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘసంస్కర్త,ప్రముఖ న్యాయవాది,స్వాతంత్ర భారత మొదటి న్యాయశాఖ మంత్రి,విశ్వవిజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అణగారిన వర్గాల ఆశాజ్యోతి,మహిళా హక్కుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి అందరి వాడిగా నిలిచిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ జిల్లా అధికారి డిఆర్డివో కౌసల్య దేవి అన్నారు.సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు డిఆర్డిఏ కార్యాలయంలో సెర్ప్-డిఆర్డిఏ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు పండ్లు సీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం డిఆర్డిఓ కౌసల్య దేవి మాట్లాడుతూ విద్యతోనే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యంలోనే ఎన్నో అవహేళనకు లోనైనప్పటికీ, పట్టుదలతో విద్యనభ్యసించి 34 డిగ్రీ పట్టాలు సాధించి విశ్వవిజ్ఞానిగా నిలిచారని కొనియాడారు. అంటరానితనం కుల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలన్నారు.భారతీయ ప్రముఖ న్యాయవాదిగా ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘసంస్కర్తగా కాకుండా స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి పరిమితం కాదని యావత్ భారత్ ప్రజానీకానికి ముందు చూపుతో ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని అద్భుతంగా రాసిన గొప్ప మేధావి ఆమె తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి,ఏవో పరమాత్మ, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు మునిగాల దయాకర్, కందకట్ల సరిత,ఏపీఎంలు సుధాకర్,పాలకుర్తి ధర్మేందర్,ప్రేమ్ రాజ్,గీత,సిసి గోలి కొమరయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు కిరణ్,సాంబయ్య,రమేష్, రాణి,డిఆర్డిఏ ఉద్యోగులు రాంబాబు,సురేష్,సీసీ రాకేష్,వివిధ విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..